# కాలమ్ దాటని కథ

## నిచ్చరిత

అతను రోజూ అర్ధరాత్రి ఇంటికి త్రాగి వస్తాడు. రాగానే భార్యను తంతాడు, తిడ్తాడు. తర్వాత ఆమె చేత వళ్ళు తోమించుకుని స్నానం చేస్తాడు. తిరిగి ఆమెతో ఆట ఆడతాడు. ఆపై బండ నిద్ర పోతాడు. పదింటికి లేచి పిచ్చి తిండి తిని ఊరిమీద పడ్తాడు. తిరిగి అర్ధరాత్రే వస్తాడు. వచ్చీరాగానే... యథా ప్రకారం తన్నడం ... తిట్టడం... స్నానం... ఆడు కోవడం!

ఈ చోద్యం మా వీధివారికి, చుట్టు ప్రక్కల వారందరికీ వింతగా ఉంది. వీళ్ళేం మొగుడూపెళ్ళాలురా భగవంతుడా అని వెర్రి వెంగళప్పల్లా మొఖం వేసుకుని చూస్తుంటారు. ఆమె ఎందుకు అతన్ని అలా భరిస్తున్నదో తెలియకుండా పోయింది. ఆ వెధవ ఎందుకు ఆమెను అంత చిత్ర హింస పెడ్తున్నాడో కూడా అర్థం కాకుండా పోయింది. ఇలా ఎంత కాలం ఈ సస్పెన్స్‌లో ఉండాలో అయోమయం అయింది.

అందుకని ఆ వాడ ఆడవారంతా ఒక వైపు, మొగవారనే వారంతా ఒకవైపు చేరి 'రంధ్రాన్వేషణ' సాగించారు.

మొగ గ్రూపులోని ఒక ఆసామీకి అతను ఒక చిన్న బారులో బాగా త్రాగి ప్రక్కవాడితో ప్రేలుతున్న నిజం దొరికింది. అదేమయ్యా అంటే — అతను ఆమెను లేపుకొచ్చాట్ట. ఆమె ఒక పెద్ద ఆసామి మూడో భార్యట. ఆమెను లేపుకొచ్చాట్ట. కావాలనేం కొట్టటం



లేదట. అదెక్కడ తనలాంటి మరొకడు దొరికితే లేచిపోతుందనే భయం తోనే కొడుతున్నాట్ట... తిడుతున్నాట్ట.

ఇకపోతే ఆడ గ్రూపులోని ఒక సి.ఐ.డీ. కారిణి లాక్కొచ్చిన నవ సమాచారం – ఆమె ఎందుకు అతను కొట్టినా, తిట్టినా, ఏం చేసినా భరిస్తుందంటే... ఇంకోడు లేపుకుపోయినా, తను లేచిపోయినా — వాడు ఇంతకంటే ఇంకేం చెయ్యలేడు కనుక — చెయ్యడు కనుక – అని అట!

ఈ రెండు రహస్యాలు తెలిసిన తర్వాత నిజంగా మా వీధి వీధంతా ప్రశాంతంగా ఉన్నది వారి మానాన వారిని వదిలేసి. వారి పిచ్చిగాని వదిలెయ్యక ఏం చేస్తారు?

—ప్రషాడార్కె

కుండా నీడపాటున బతుకులు వెళ్లిపోడమే ఆ యింటి మగవాళ్ల కోరిక. ఆయన ఏకఛత్రాధిపత్యం ఇంతకాలం సాగడానికి వారి బాధ్యత కూడా తక్కువేం కాదు మరి!

ఈ మెతక సరుకులోకి మెరుపుదాడిలా ప్రవేశించిన మెరిక పేరు శివం. మొన్నటి ఎలక్షన్లకి ఓటు హక్కు వచ్చిన వయసు వాడిది ఢిల్లీలో చదువుకుంటూ ముత్తాతగార్ని స్టడీ చెయ్యడానికి శలవలకి వచ్చాడు.

'అందర్లా చాటున గాక ఎదురుగా సిగరెట్లు తాగి ముత్తాత మొహాన్నే పొగవదులుతాడు, హవాయ్ స్లిప్పర్స్‌తో ఇల్లంతా తిరుగుతాడు, ఇరవైఅయిదు రూపాయిలు కట్టి తన పేరు చివరి 'శాస్త్రి' తెగ్గొట్టించుకున్నానని చెబుతాడు... యిలాటివేగా చేస్తాడు' అని శివం గురించి విన్నవాళ్లంతా అనుకున్నారుగాని అలాటివి ఒక్కటైనా చెయ్యలేదు! పైగా ఆయన డికాక్షను కాఫీ అయినా పుచ్చుకుంటారేమో గాని వాడు వక్కపొడి అయినా వేసుకున్నట్లు కనపడదు.

"మీ ముత్తాతగారి జీవిత చరిత్రగాని రాస్తావ ఏం రా?" అని అడిగింది శాస్త్రిగారి భార్య వాడొచ్చిన వారానికి కాబోలు. "రాయా లనే ఉందండీ, ఎందుకో తెలుసా? అలాంటి పొరపాటు నాయకత్వం మరెవరూ వహించకుండా". ఈ మాట శివం హాలులో నిలబడి గట్టిగా అన్నాడేమో ఎక్కడి వాళ్లక్కడ పనులు మానేసి అక్కడ పోగయిపోయారు. నిరంకుశానికి జవాబుగా ఏ చిన్న విప్లవకారుడు దొరికినా ఆ వీపు వెనక చేరడం 'మంద' బుద్ధి ముఖ్య లక్షణం కదా! ఆ వేళకి శాస్త్రిగారు ఇంట్లో లేరనుకోడం వారికాపాటి ధైర్యాన్నయినా ప్రసాదించింది. శివం కొనసాగించాడు:

"కొన్ని దశాబ్దాల నుంచి తాతగారు దేన్నయినా తన దృష్టినుంచే పరిశీలించి పరిష్కరించడం చేస్తున్నారు. బద్ధకస్తులూ భోగలాలసులూ అయిన కుటుంబ సభ్యులు ఆ మనస్థయిర్యాన్ని తమ స్వార్థానికిఅనువుగామలచుకున్నారు. తాతగారు దాన్ని తమ నాయకత్వాన్ని గౌరవించడంగా, తమ పెద్దరికాన్ని మన్నించడంగా అర్థం చేసుకున్నారు. తమ ఏలుబడిని మరింత సంకుచితంగా రూపు దిద్దుకున్నారు. ఇంట్లో అయినా రాష్ట్రంలో అయినా దేశంలో అయినా హీరో వర్షిప్ ఉంటే నీరోలు వర్ధిల్లక మానరు. తాతగారిది చాలా మంచి ఆరోగ్యం గనక ఎవరికే రోగం వచ్చినా 'ఏదో తినేసి ఉంటారు, భరించండి' అంటారు. ఆయన్ది చాలా జాగ్రత్త గనక ఎవరింట్లో ఏ దొంగతనం జరిగినా 'అశ్రద్ధగా ఉంటే ఏమవుతుంది, అనుభవించండి' అంటారు. వీటన్నిటినీ మించి ఈ వారంలో నేను ఆయన్లో ఓ ప్రత్యేకత చూశా....."

నిజానికి ఊపిరి బిగబెట్టుకు వింటున్న ఆ యింటి జనంతో పాటు శివం చూడనిది ఒకటుంది! చడీ చప్పుడూ లేకుండా చాటున నిలబడి శాస్త్రిగారు ఆ చుట్టు పక్కలే ఉండి వినడం!!

"ఓ ఉదాహరణ యిస్తే నే చెప్పేది యింకా మీకు సులువుగా బోధపడుతుంది. ఇప్పుడొస్తున్నాయి చూడండి, గ్రైండర్, కుకర్, గాస్‌స్టవ్, ఫ్రిజ్ ఇలాంటి వంటింటి సులభసాధనాలు పల్లెటూళ్లో సహా ఇవిప్పుడు వాడుతున్నారు. ఇంకా యివిక్కడ చేరలేదంటే ఆయన మనస్తత్వమే కారణం. తాతగారు తన జీవితంలో ఎంతో కష్టపడి పైకొచ్చారు. ఇంకో అంత కష్టపడి ఇంత ఆస్తిని నిలబెట్టుకొచ్చారు. ఇప్పటికీ ఎంతో కష్టంతో ఇంత పెద్ద సంసారాన్ని ఒక్క చేతిన ఈదుకొస్తున్నానని విశ్వసిస్తు న్నారు. అందుకనే కష్టపడందే లభించే ఫలి తాలు, అంటే 'తేలిక సాధనాలు' ఆయన ఆమోదించలేదు. సులభంగా జరిగిపోయేదేదీ ఆయనకి నచ్చదు. పెద్ద మామయ్య పెళ్లికి ఏమైందిట! ఉన్న ఊళ్లో హాయిగా కన్ను కలిగినట్టు పెళ్లి చేస్తానని కన్యాదాత మొత్తుకుంటే యీయన విన్నారా! రెండొందల మందినీ తిరపతికి నడిపించారు. తిరిగొచ్చేసరికి సగంమందికి జ్వరాలుట. అక్కడికి గాని ఆయనకి పెళ్లైనట్టు ఉండదు!"

"ఓరి డిప్పకాయ్! హనుమంతుడి దగ్గరా కుప్పిగంతులు?" అంటూ ఇక ఉండలేక శాస్త్రిగారు వెనకనుంచి శివం జబ్బ చరిచారు. ఎక్కడి వాళ్లక్కడ చల్లగా సర్దుకున్నారుగాని శివం చెక్కు చెదరలేదు. పైగా యిటు తిరిగి యిలా జవాబు చెప్పాడు:

"నియమాలూ నీతులూ కాలాన్నిబట్టి మారక తప్పదు తాతయ్యా! నోటి మాటకాదు రుజువు కూడా ఉంది, కావలిస్తే చూడు. నిన్ను నమ్మి కిమ్మనకుండా పడి ఉన్నారను కుంటున్నావే నీ నాయకత్వంలోని యీ యింటి జనం, మరి నీకు వ్యతిరేకంగా నేను చెబుతూంటే, ఇంతసేపూ అంత ఆసక్తితో విన్నారేం!"